ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 7 | ఆగస్టు | 2025 | పేజీలు: 9



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

2



# మహిళలకు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సొనాలలో కోళ్ల పెంపకం ఫారం ప్రారంభం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

9



## తెలంగాణ స్ఫూర్తి ప్రధాత కొత్తపల్లి జయశంకర్

కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు. అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు.

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్.

9





9

## రాష్ట్ర సాధనకు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్

అదనపు ఎస్పీ బి సురేందర్ రావు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో ముందస్తుగా రక్షాబంధన్

### జాన్సన్ నాయక్ కు రాఖీలు కట్టిన పలువురు మహిళా కుటుంబం



ఖానాపూర్ , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ కట్టే అపురూపమైన పండగ రక్షాబంధన్ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ పలువురు మహిళా కుటుంబాలు రాఖీలు కట్టి సోదర సోదరీ భావాన్ని పంచుకున్నారు ఈ వారంలో వచ్చే రక్ష బంధన్ రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తుగా పలువురు బంజారా సోదరిమ ణులతో పాటు పార్టీకి సంబంధించిన పలువురు తాజా మాజీ ప్రజాప్రతి నిధులు జాన్సన్ నాయక్కి రాఖీలు కట్టారు . గతంలో మలేషియా దేశంలో చిక్కుకున్న అనేక కుటుంబాల వ్యక్తులను సదేశానికి చేర్చిన బుఖ్య జాన్సన్ తమ కుటుంబంలో ఒక అన్నగా తలచి బాధిత కుటుంబాలన్నీ ఖానాపూర్ క్యాంపు కార్యాలయానికి బుధవారం విచ్చేసి రాఖీలు కట్టి రక్తం పంచుకొని తోపుట్టకపోయినా సొంత అన్నల తమ కుటుంబాలను కాపాడని మహిళలు ఈ సందర్భంగా అన్నారు బంజారా మహిళలు ఏకంగా బంజారా పాటలతో పాటు గుస్సాడీ నృత్యం చేసి అలరించారు ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన సోదరీ మణులకు ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు బుఖ్య జాన్సన్‌కు తెలిపారు.

# అంగన్వాడీల్లో తల్లిపాల వారోత్సవాలు



ఖానాపూర్ ,ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ వన్ టు అంగన్వాడి కేంద్రాల్లో వారోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు చంద్రకళ, చందు రాణి లు బాలింతలు పోషకమైన ఆహారం తీసుకొని తమ పిల్లలకు తల్లిపాలనే అలవాటు చేయాలని కోరారు బుధవారం వ్యాక్సినేషన్ సందర్భంగా పలువురు పిల్లలకు టీకాలు వేసిన ఆరోగ్య కార్యకర్తలు పిల్ల తల్లులు గర్భిణీ స్త్రీలు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, సభ్యులు బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజు వావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.




ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 20, 2025 తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 28, 2025న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, 7382592852 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అసభ్యకర ఫోటోలు చిత్రీకరించిన వ్యక్తి అరెస్ట్

### రూరల్ సిఐ ఆకుల అశోక్

నస్పూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): నస్పూర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోషల్ మీడియా లో వీడియో షేర్ చేసిన కర్రు సందీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్సప్లోటెడ్ చిల్డ్రన్ ( ఎన్ఎస్ఎంఈ ) సంస్థ గుర్తించి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగానికి సమాచారం అందించారు.అనంతరం, సైబర్ సెక్యూరిటీ వింగ్ అందించిన సమాచారంపై స్పందించిన నస్పూర్ పోలీసులు సైబర్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ ఆకుల అశోక్ నేతృత్వంలో జరిపిన విచారణలో సరైన ఆధారాలు సేకరించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అశోక్ మాట్లాడుతూ "ఇంటర్నెట్‌లో చిన్నారుల అసభ్యకరమైన విష యాలపై వెతకడం, వాటిని షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం, ప్రచారం చేయడం లాంటివి అత్యంత తీవ్ర నేరాలు. ఇటువంటి చర్యలు చేసిన ప్రతి ఒక్కరిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ కఠినంగా స్పందించి, చట్టరీత్యా చర్యలు తీసుకుం టుంది" అని హెచ్చరించారు.ఈ కేసుకు సంబం ధించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నస్పూర్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యు.ఉపేందర్ రావు పాల్గొన్నారు.




# సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బేజ్జూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): మండలకేంద్రంలో బుధవారం ఎస్సై సర్తాజ్ పాషా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఫోన్ కాల్స్, మేసేజ్,, వాట్సప్ యాప్ పట్ల అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. నిర్లక్ష్యంవహిస్తే చాలా నష్ట పోతామని తేలిపారు.నేరాలగురించి వివరించారు. ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ అన్సర్ హుస్సేన్.ఖాజామియ.అబ్దుల్ హాకిం. ఇబ్రహిం. షౌఖత్ ఆలీ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి): రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఆత్య పాత్యా అసోసియేషన్ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో మంచిర్యాల జిల్లా ఆత్య పాత్యా అసోసియేషన్ సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య హాజరై మాట్లాడుతూ భావిభారత ఒలంపిక్ పథకాల విజేతలు ఎందరో ఉన్నారని, గ్రామస్థాయిలో ఉన్న క్రీడ రత్నాలను వెలుకి తీయడం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను, కొత్త క్రీడా పాలసీలను ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్, మందమరి, లక్షింపేట, చెన్నూరు, బెల్లంపల్లి, జన్నారం మండలాల నుండి సుమారు 150



మంది బాల బాలికలు హాజరయ్యారని వీరు హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో ఈనెల పదో తారీఖున రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా జట్టు పాల్గొంటుందని తెలిపారు. పట్టణంలో ఎన్నికైన బాలబాలికల జట్టు వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనపర్తి రమేష్, సంతోష్, దేవేందర్, కోశాధికారి దంతుల వర్షా, మల్లికా, సోనీ, వైశాలి, రాజలింగు, రఘు, రాము పాల్గొన్నారు.

# మహనీయుడి సేవలు మరువలేనివి

*– తుంగపిండి రాజలింగు..*

**మందమర్రి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** మందమర్రి స్వర్గీయ ఆచార్య జయశంకర్ సార్ జయంతి పురస్కరించుకొని మహనీయుడికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఘన నివాళులు అర్పించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షకు ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, స్వరాష్ట్ర స్ఫూర్తి ప్రదాత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఊపిరిగా బతికిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికై తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి అని ఆర్థిక శాస్త్రంలో పీ.హెచ్.డి. పట్టా పొంది, ప్రిన్సిపల్ గా, రిజిస్టర్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు నిర్వహించారని గుర్తు చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ అంతకుముందు నాన్ మల్కీ ఉద్యమంలోనూ, సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారనీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర



ఏర్పాటు అవశ్యకతకపై పలు పుస్తకాలు రచించారనీ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ జాతిపిత ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మేనేజర్ టి.రాజేశ్వరి, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి.శ్రీనివాస్, డి. మహేష్, జూనియర్ అకౌంటెంట్లు వెంకటేష్, శ్రీకర్, జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్. రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ. సమీర్, ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై మందమర్రి పోలీసు అవగాహన

**మందమర్రి , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలను అరికట్టేందుకు పట్టణ పోలీసులు అవగాహన కార్యక్రమాలును నిర్వహిస్తున్నారు. పట్టణ ఎస్సై రాజశేఖర్ నేతృత్వంలో బుధవారం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకున్నప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలా ఫిర్యాదు చేస్తే, బాధితుల ఖాతా నుండి బదిలీ అయిన నిధులు ఏ ఖాతాలోకి వెళ్లాయో వెంటనే గుర్తించి, ఆ ఖాతాలను స్తంభింపజేస్తారని తెలిపారు. ఒక చిన్న ఫిర్యాదు ద్వారా రూ. 100 నుండి కోటి వరకు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన అన్ని నిధులను స్తంభింపజేయవచ్చని వివరించారు. బ్యాంక్ పేరుతో లేదా కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా ఓటీపీ ఓ.టి.పి అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని సూచించారు. సైబర్ స్మార్ట్‌గా వ్యవహరిస్తూ, ఓటీపీ అడుగుతున్న వారిపై 1930కి ఫిర్యాదు చేయాలని అన్నారు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో జాగ్రత్తగా ఉండాలని, విడియో కాల్స్ రూపంలో బ్లాక్మెయిల్ కు గురైన సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ మిలన్, బ్లూ కోర్ట్ సిబ్బంది కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**లక్ష్మణ చాంద, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని లక్ష్మణ చాంద ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు. బుధ వారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్యాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యా హ్న భోజన కార్మికులకు తగు సూచనలు సలహాలు ఇచ్చి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలియజేశారు. అలాగే పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేసి ఆకు కూరలను పండించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించాలని ప్రధానోపాధ్యాయులకు పంచాయతీ కార్యదర్శి కి తెలియజేశారు. పొట్టపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదా రులకు పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు, అన్న ప్రసాదం శ్రీమంతం



**వాంకిడి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని కానర్గం సెక్టార్లో గలగ్రామం లోని అంతపూర్ సెంటర్లో బుధవారం రోజున తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ యం, గోదావరి, ఆశా వర్కర్, విమల మాట్లాడుతూ డెలివరీ అయిన తరువాత ఒక గంట లోపు వచ్చేపాలను ముర్రుపాలు అంటారని ఆ పాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పాలు తాగడం వలన పిల్లలలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు అలాగే తల్లులకు డెలివరీ తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలు ఏమి రావని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి,పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసాదం , శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ దొంగ్రే లలిత, ఆత్రం శంకరమ్మ, ఆత్రం గౌరవం బాయ్, లక్ష్మి, విమల, రేవతి, అంగన్వాడి సెంటర్, ఆయా పార్వతా బాయ్ పాల్గొనడంతో పాటు గర్భిణీలు, బాలింతలు,గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి



**వాంకిడి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుర్నులే నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించినటు వంటి వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు .దుర్గం జీవన్ వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు,మాజీ సింగిల్ విండో చైర్మన్ మండొకర్ దాదాజీ, మండల ప్రధాన కార్యదర్శి. సెండే. హనుమంతు,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు. జాడే. సునీల్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఖజానా కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా ఖజానా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖజానా శాఖ అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. డిటిఓ సరోజ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో తన రచనలు ప్రసంగాల ద్వారా ఎంతో మందిని ఉద్యమం వైపు ముందుండి నడిపించారని అన్నారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలు తెలంగాణ సమాజం ముందు ఉంచి, ప్రజలను జాగృతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి దాత్రిక రమేష్, అధికారులు శ్యాంసుందర్, రవిచందర్, సుజన్, ఫహీం, విజయ్ కుమార్, పాల్గొన్నారు.



# మారు మూల గిరిజన ప్రాంత ప్రజలకు రక్షగా

## ఆర్.ఎం.పి వైద్యుల అపూర్వ సేవలు






**కాగజ్ నగర్ రూరల్, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** మారుమూల గిరిజన తాండాలలోనూ, సాధారణ వైద్య సదుపాయాలు లేని ప్రాంతాల్లోనూ ఆర్.ఎం.పి వైద్యులు ప్రజల ప్రాణాలకు రక్షగా నిలుస్తున్నారు. గ్రామస్థుల తొలి ఆశ, అత్యవసర పరిస్థితుల్లో తొలి అండగా నిలిచే వ్యక్తులు ఈ ఆర్.ఎం.పిలే కావడం గర్వకారణం. ఇటీవల ఊట్పెల్లి సమీపంలోని ఓ గిరిజన తాండాలో నివసి స్తున్న ఓ గర్భిణీకి అత్యవసర శస్త్ర చికిత్స అవ సరమై రెండు యూనిట్ల రక్తం తక్షణమే కావలసిన పరిస్థితి ఎదురైంది. ఆ సమయంలో స్థానిక ఆర్.ఎం.పి వైద్యుడు తౌటం శ్రీని వాస్ గారు మానవతా దృక్పథంతో స్పందించి, వంగరి ప్రవీణ్ గారి సమన్వయంతో రక్తదాతలను సంప్రదించి వెంటనే మొదటి యూనిట్ రక్తాన్ని సమకూర్చారు. శస్త్రచికిత్స జరిగేంత వరకు తానే అక్కడే ఉండి గర్భిణీకి మానసిక భరోసా కలిగించారు. తరువాత రెండవ యూనిట్ రక్తాన్ని కూడా స్వచ్ఛంద దాతల ద్వారా అందించి, గర్భిణీ ప్రాణాలను కాపాడారు. ఈ ఘటన ద్వారా, ఆర్.ఎం.పిలు కేవలం వైద్యులుగా మాత్రమే కాకుండా, జీవరక్షకులుగా మారుతున్నారని మరోసారి రుజువైంది. గ్రామ ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఈ వైద్యులు, ఎలాంటి ప్రతిఫలం ఆశించ కుండా సేవే ధర్మంగా నమ్ముకుని పనిచేస్తున్నారు. ప్రతి గ్రామానికీ ఒక ఆర్.ఎం.పి అంటే, ప్రజలకు ఒక నమ్మకము,ఒక రక్షణ కవచం. ఈ దేశంలో మారుమూల ప్రాం తాల ప్రాణ రక్షణలో ఆర్.ఎం.పి వైద్యుల పాత్ర అమూల్యం. మానవత్వాన్ని నిలబెట్టిన తౌటం శ్రీనివాస్, వంగరి ప్రవీణ్ మరియు సహాయహస్తం అందించిన రక్తదాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేసిన గ్రామస్థులు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు



**కుంటాల, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఆశయాల రూపకర్త అయినటువంటి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకొని ఆయనకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన తెలంగాణ కు చేసిన కృషిని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరును కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ . రాథోడ్ సురేశ్ గారు వివరించారు అదేవిధంగా రేపు అందరు విద్యార్థులు జయశంకర్ సార్ జీవిత చరిత్ర అయినటువంటి ఓడవని ముచ్చట అనే పుస్తకం చదవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు సంగీత మేడమ్, రమ్యా మేడమ్, ఉమేష్, హరీష్, లింగయ్య బండారి గజేందర్, ముత్యం, చిరంజీవి పాల్గొన్నారు.

## కలేక్టరేట్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ 91వ జ యంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరం లో బుదవారం జ్యోతి ప్రజ్వల న చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఘణంగా నివాళు లు అర్పించారు. ఈ సంద ర్భంగా కలేక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచా ర్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆ యనకు మనం అందించే నిజ మైన ఘన నివాళి అని పిలు పు నిచ్చారు.

## మోడల్ స్కూల్ లో బుర్రకథ పై అవగాహన కార్యక్రమం



**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం బుర్రకథపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అనురాధ తెలుపుతూ తెలంగాణ సంస్కృతులలో భాగమైన బుర్రకథ జానపదాల పట్ల విద్యార్థులకు వాటి ప్రాముఖ్యత గురించి తెలుపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే తెలంగాణలో ఉన్న చరిత్రను సంస్కృతిని విద్యార్థులకు బుర్ర కథ ద్వారా కొంతవరకు పరిచయం చేశారు. ముఖ్యంగా మన ప్రాచీన జానపదుల పట్ల నేటి కాలంలో విద్యార్థులకు అవగాహన లేకపోవడం విద్యార్థులు చరిత్రను మరిచిపోయే విధంగా సమాజం మారిందని పేర్కొన్నారు. ఇటువంటి వాటిని విద్యార్థులకు పరిచయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని జయశంకర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచి ఉంటారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దపూర్ గ్రామ శివారు అక్కంపేటలో జన్మించారని ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మలదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు సలహాదారుడుగా, మార్గదర్శిగా తోడ్పటును అందించాడన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కనులారా చూడాలని అనంతరం మరణించాలని అనేవాడని తెలిపారు. విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లి నుంచి ఢిల్లీ దాకా ఢిల్లీ నుంచి అమెరికా దాక వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల అసమానతలు పట్ల తీవ్రంగా పోరాటం చేశారని తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్ అని చెప్పారు. అధ్యాపకునిగా పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలో నిత్యం ఆలోచించే ఆచరించే మహనీయుడు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, పోగుల మల్లయ్య, రేవేల్లి ఓదెలు, జిలకర మహేష్, గడ్డం రాజు, జక్కబోయిన కుమార్, మూర్తి, ఆర్నె సతీష్, పైతర ఓదేలు, మీనయ్య, కొండ కుమార్, పిల్లి సతీష్, కలువల సతీష్, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్, గోనే రాజేందర్,మనీ, శివ, కురుమ దినేష్,రాజేందర్, శ్రీకాంత్, పులి వెంకటేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు రజియా, మహిళా నాయకురాలు పూరెల్లి రాజేశ్వరి, జల్లంపల్లి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జన్మదిన వేడుకలు



**చెన్నూరు, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను బుధవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడంలో కీలక పాత్ర పోసించి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్‌దేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై కృషి చేసిన ప్రొఫెసర్ జయ శంకర్‌ని పురస్కరించుకుంటూ గురువారం మందమర్రి పట్టణంలో ఆయన విగ్రహ ఆవిష్కరణ బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో జరుగుతుండగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరువుతున్నారని, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, చెన్నూరు మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, నాయకులు మల్లిఖార్జున్ యాదవ్, జడల మల్లేష్, నయాబ్, రాజశేఖర్, ప్రశాంత్, మనోహర్, గోపి, వెంకన్న, సంపత్, అక్కేం బాపు, శివతేజ పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటిది

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తల్లి పాలు పసి పిల్లలకు అ మృతం లాంటిదని, ప్రసవం అ యిన వెంటనే పిల్లలకు అందిం చే ముర్రుపాలు ఎంతో శ్రేయస్క రమని సి.డి.పి.ఓ. మిల్కా అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధి లోని శ్యామ్ పూర్ కేంద్రంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజ నాలపై సూపర్ వైజర్ చిత్రకళ, అంగన్వాడి టీచర్ లతో కలిసి గర్భిణులు, బాలింతలకు అవ గాహన కల్పించారు. పసి పిల్ల లకు తల్లిపాలు ఎంతో శ్రేయ స్కరమని, తల్లిపాల కారణంగా పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని, 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై తల్లి పాల ప్రభావం అధికంగా ఉంటుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు పాలు పట్టే విధానాల పై వివరించారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులు, ప్రతిరోజు అంగ న్వాడీ కేంద్రంలో అందించే పౌ ష్టికాహారాన్ని తప్పనిసరిగా తీ సుకోవాలని తెలిపారు.



# అనర్హులకు రివార్డులు, పురస్కారం

### మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రమ్

**సిర్పూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీని మరియు వన్యప్రాణులను రక్షించాలని అవార్డు మరియు రివార్డులు అర్హత లేని వారికి ఇచ్చారని సిరిపూర్(టి)మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రమ్ ఆరోపించారు. దుర్గం విక్రమ్ సిర్పూర్ (టి)అటవీ క్షేత్రాధికారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాకు విడుదల చేసిన ప్రకటన లో మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రమ్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది ఆదివారం రోజున సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణ కొరకు కృషి చేసిన అవార్డులు మరియు నగదు పురస్కారం రివార్డు అందించినట్లు సోషల్ మీడియా వేదిక ద్వారా, వార్తా పత్రికలలో చూసి అటవీ మరియు వన్య ప్రాణుల సంరక్షణ కొరకు అవార్డు మరియు నగదు పురస్కారం పొందడానికి ఎలాంటి అర్హతలు ఉండాలి,అవార్డు నగదు పురస్కారం పొందినవారు అటవీ మరియు వన్య ప్రాణులను ఏ విధంగా సంరక్షించాలి వివరంగా తెలపాలని అదే విధంగా మండలంలోని నవ్వేగం గ్రామానికి చెందిన ఎల్ములే కిషోర్ అనే వ్యక్తికి అవార్డు మరియు ఐదువేల నగదు రివార్డు అందించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారని, అవార్డు మరియు నగదు రివార్డు పొందిన ఈ



వ్యక్తిఅటవీ మరియు వన్యప్రాణులను ఏ విధంగా సంరక్షించారో వివరంగా తెలపాలని అన్నారు. అన్ని అర్హతలు ఉన్నవారికి అవార్డులు నగదు పురస్కారం ఇవ్వాలి గాని అర్హులు కాని వారికి అవార్డులు నగదు రివార్డు ఇచ్చి ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తూ పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సొమ్మును తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇట్టి విషయంపై సిర్పూర్ (టి) అడవి శాఖ అధికారులు సన్మాయంగా ఫిర్యాదును స్వీకరించి, పూర్తి వివరాలను జవాబుదారితనంగా వివరించి క్లుప్తకతముగా ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

## మా ధ్యమిక విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్




**ఆదిలాబాద్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి (ఆర్ ఐ ఓ)జాదవ్ గణేష్ కుమార్ బుధవారం జి ల్లాలోని గుడి హత్నూర్ ప్రభు త్వ జూనియర్ కళాశాల ను ఆ కస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆదిలాబాద్ జి ల్లాలో ఉన్న ప్రముఖ రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, ఉ ద్యోగులు, వ్యాపారవేత్తలు, ప్ర భుత్వ జూనియర్ కళాశాలల లోనే చదువు కున్నామని అ న్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉచిత నాణ్యమై న విద్యతో పాటు, ఉచిత పా ఠ్యపుస్తకాలు అనుభవం కలిగి న అధ్యాపకులు ఉన్నారని తె లియజేశారు. జీవితంలో ఇంట ర్మీడియట్ విద్య అనేది ప్రధాన భూమిక పోషిస్తుందని, మీ జీవి త లక్ష్యాన్ని నిర్దేశిస్తుందని, మీ ఆశయాలను నెరవేరుస్తుందని, కావున అందరూ కష్టపడి ఇష్ట ముతో చదవాలని విద్యార్థుల కు తెలియజేశారు. గత సంవ త్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యలో ప్రముఖ మార్పులు చోటు చేసుకున్నాయని అన్నా రు. ఆదిలాబాద్ జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రతి తరగతి గదిలో సీసీ కె మెరాలు అమర్చడం జరిగింద ని, త్వరలోనే స్మార్ట్ బోర్డ్స్ కూ డా రాబోతున్నాయని తెలియ జేశారు. ఇంకా విద్యార్థులకు ఏ మైనా సమస్యలు ఉంటే తెలి యజేయవలసిందిగా కోరారు. కాగా ఒక విద్యార్థిని మా కళా శాలకు రహదారి బురద మ యంగా ఉందని, తాగునీరు లేదని చెప్పగా, వెంటనే కళా శాల ప్రిన్సిపాల్ ని ఉద్దేశించి త గిన ఆధారాలు తీసుకొని తన ఆఫీసుకు రమ్మన్నారు. అదే విద్యార్థిని మా తరగతి గదుల కు విద్యుదీకరణ పాడైపోయిం దని, ఫ్యానులు లేవని అనగా వెంటనే మాధ్యమిక విద్యాధి కారి స్పందిస్తూ, మీ కళాశాలకు ప్రభుత్వము రూపాయలు 12 లక్షలు మంజూరు చేసిందని, నెలలోపల మీ కళాశాలకు వి ద్యుదీకరణ, మరమ్మత్తులతో పాటు, ప్రతి తరగతి గదిలో 4 ఫ్యానులు అమరుస్తామని, అ దేవిధంగా కళాశాలకు రంగులు వేయిస్తామని తెలియజేశారు. దీనితో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మాధ్యమిక విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధ్యమిక విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ గారితో పాటు, పర్యవేక్షకులు మోసిన్, కళాశాల ప్రిన్సిపాల్ దెబ్బడి శ్రీనివాస్ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి, మలిదశ ఉ ద్యమాలలో అలుపెరగని పో రాటానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. బుధ వారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వ హించిన వేడుకలలో ప్రాజెక్టు అధికారి పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ తెలంగా ణ సాధన ఉద్యమంలో, ప్రజలను చైతన్యం చేయడంలో ప్ర ముఖ పాత్ర వహించారని తెలిపారు. తెలంగాణ సాధనలో జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఓ.(పి వి టి జి) మెస్రం మనోహర్, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి కుడిమేత మనోహర్, ఈ ఈ తానాజీ, పాల్గొ న్నారు.

# కు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు

**ఖానాపూర్ రూరల్ , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తల్లిపాల వారోత్సవాలు భాగంగా ఖానాపూర్ మండలంలోకు గ్రామాలైన ఎర్వ చింతల్, చామన్పల్లి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం అంగన్వాడీ టీచర్ కవిత, శోభ, ఆశా వర్కర్ లత, ఆయా కళ,నరసమ్మ కలిసి నిర్వహించారు పౌష్టికాహారం తల్లిపాల శ్రేయస్కరం తో పిల్లలకు అన్న ప్రాస న కార్యక్రమం నిర్వహించారు ఇందులో అంగన్వాడి సెంటర్ పిల్ల తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్, గద్దర్ సేవలు చిరస్మరణీయం



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్తగా, తెలంగాణ ప్రజల సాధి కారత కోసం తన జీవితాన్ని సై తం అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయశంకర్ సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఆ యన చేసిన సేవలని గుర్తు చే సుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తె లంగాణ ఉద్యమంలో జాతిని జాగృతం చేయడంలో జయ శంకర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉన్నత విద్యావంతు డిగా, ప్రొఫెసర్ గా ఎంతోమంది జీవితాలను మార్చిన వ్యక్తి అ ని, తన జీవితమంతా తెలంగా ణ రాష్ట్ర సాధనకోసం పోరాడి న మహొన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నడవడం ద్వారా, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం ద్వారా ఆ యనకు నిజమైన నివాళుల ర్పించగలమని, యువత ఆ యనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగా లని ఆకాంక్షించారు. ప్రజా యు ద్ధ నౌక గద్దర్ వర్ధంతి సంద ర్భంగా గుణంగా నివాళులు అర్పిస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తన గాత్రంతో యా వత్ తెలంగాణ ప్రజలను ఉద్య మం వైపు నడిపించి, ఎన్నో ప్ర జా పోరాటాల్లో పాల్గొన్న గద్దర్ సేవలు మరువలేనివని, తెలం గాణ ప్రజా ప్రభుత్వం వారి పేరి ట గద్దర్ అవార్డులను సైతం ఇ వ్వడం సంతోషకరమైన విష యమన్నారు.ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధా న కార్యదర్శి వేముల నాగరా జు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు సా మ రూపేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, సీ నియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, మర్సకోళ్ల గౌతమ్, సురేష్ కుమార్, అశోక్, వా సీం , ముర్తుజా, సమీ ఉల్లాఖా న్, అఫ్సర్ అలీ, మేకల జితేం దర్, మన్సూర్ ఖాన్, అఫ్సర్ ఖాన్ రేండ్ల రాజన్న, అలీం తది తరులు పాల్గొన్నారు.

# రోడ్డును ఆక్రమించిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోండి

## అధికారులకు పిర్యాదు చేసిన స్థానికులు



**చెన్నూరు, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** రోడ్డును ఆక్రమించి ప్లాట్లుగా ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు అమ్మేస్తున్న కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకొని రోడ్డు స్థలానికి రక్షణ కల్పించాలని బుధవారం రోజున పలువురు స్థానికులు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ, చెన్నూరు తహసీల్దార్ మల్లికార్జున్ తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. రోడ్డు స్థలానికి తప్పుడు పత్రాలు సృష్టించడమే కాకుండా మంత్రి పేరు చెప్తూ అమాయకులకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నాడని, తప్పుడు పత్రాలతో రోడ్డు స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా మంత్రి పేరు చెప్తూ ప్లాట్ల రూపంలో రోడ్డు స్థలాన్ని అమ్మేస్తున్న కాంగ్రెస్ నేతపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నవోదయ స్కూల్‌కు గిరిజన బిడ్డ



**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బోథ్ మండలంలోని కంటేగాం నైతం సాయి దీపక్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరాలను తెలుపుతూ సాయి దీపక్ ప్రాథమిక పాఠశాల విద్యాభ్యాసం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కంటగాం ప్రాథమిక పాఠశాలలో చదివినట్లు తెలిపారు. నైతం కేశవ్-నందు దంపతుల కుమారుడైన నైతం సాయి దీపక్ నవోదయ కాగజనగర్ లో సీటు సాధించడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. అనంతరం నవోదయ స్కూల్ లో సీటు పొందిన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం తో నే సీటు సాధించానని సాయిదీపక్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఆడేం యాదవ్ రావు, రాథోడ్ గోవింద్, దీటి రంజిత్ కుమార్, పంచాయతీ సెక్రటరీ రవీందర్, మరియు తల్లిదండ్రులు నైతం కేశవ్-నందు, గ్రామస్తులు గణేష్, కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయులు ఆ చార్య జయశంకర్ జయంతి సందర్భంగా నెరడిగొండ మండ ల కేంద్రంలోని ఎమ్మెల్యే నివా సంలో ప్రో. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఘ ణంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తన జీ వితాంతం తెలం గాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహొన్నత ఉద్యమ శి ఖరం అని, తెలంగాణ సిద్ధాంత కర్త అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయా మండలాల నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



## ఢిల్లీ మహాధర్నాలో ఆదిలాబాద్ నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బిసిలకు 42 % రిజర్వేషన్ కొరకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రుల ఆ ధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌తో పాటు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, డిసిసిబి అధ్యక్షు లు అడ్డిబోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, తలమడుగు మాజీ జెడ్పిటిసి గోకగణేష్ రెడ్డి. ఆత్మ చైర్మన్ గొల్లరాజు యాదవ్ పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా బోధనాభ్యసన సామాగ్రి పంపిణీ



**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,నవ నిర్మాణ్ సొసైటీ సభ్యుడు పడిగెల నాగరాజు తన జన్మదినం సందర్భంగా గిరిజన గూడేలైన మహదుగూడ,పార్డి.కే పాఠశా లలకు బోధన అభ్యసనకు ఉపయోగకరమైనటువంటి వివిధ రకాల చార్ట్ లను బుధవారం పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు బిస్కెట్ పాకెట్స్ ను పంచిపెట్టి వారి మధ్య తన జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషమని తెలిపారు.విద్యార్థులు నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కచ్చకాయల హరీష్,జాదవ్ పవన్, కోరుట్ల నిఖిల్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఢిల్లీ ధర్నాలో సోనాల కాంగ్రెస్ నాయకులు




**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతో బుధవారం ఢిల్లీ లో జంతర్ మంథర్ వద్ద మహా ధర్నాలో సోనాల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తామెంతో తమకంతా అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 42% బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తే కేంద్ర ప్రభుత్వం బిల్లు పాస్ చేయకుండా బీసీలను మోసం చేస్తున్నందుకుగాను అధిష్టానం పిలుపు మేరకు ఢిల్లీ నడిగడ్డ పైన జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు అనిల్ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, కసిరి పోతన్న, మాజీ సర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా నేటి నుండి వానాకాలం పంటకు సాగునీరు

**లక్ష్మణచాంద, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోనీ వానాకాలం పంటకు సాగునీరు అందించే ప్రణాళిక పై తెలంగాణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమీకృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ సమావేశ నిర్ణయం ప్రకారం గురువారం అనగా నేడు 11 గంటల నుండి సరస్వతి కాలువ ద్వారా సాగు నీరు విడుదల అవుతుందని ఇరిగేషన్ ఇంజనీర్ సర్కిల్ వారు తెలియపరిచారు.

# తమ్మిడిహట్టి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై ఆ పార్టీల నేతలకే నమ్మకం లేదు
- కాళేశ్వరం అక్రమాలపై దర్యా ప్తు సీబీఐకి అప్పగించాలి
- జీవో 49 పై బీజేపీని బద్నాం చేయవద్దు
- బీజేపీ చీఫ్ రామచందర్ రావు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మే రకు కొముురం భీం జిల్లాలో కౌ టాల వద్ద తమ్మిడి హెట్టి ప్రాజె క్టు పనులు ప్రారంభించాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం సహ కరిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్య క్షు డు రామ చందర్ రావు అ న్నారు. ఇందుకు వెంటనే డీపీ ఆర్ ను సైతం సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆసిఫాబాద్ కొమురం భీం జి ల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగే ష్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి పార్టీ కార్య క్రమాల్లో పాల్గొన్నారు. అనంత రం ఆయన మీడియాతో మా ట్లాడారు. బీజేపీలో చేరే వారికి తమ ద్వారాలు తెరిచే ఉంటా యన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఆ పార్టీల నేతలకే న మ్మకం లేకుండా పోయిందని, త్వరలోనే బీజేపీలో భారీగా చే రికలు ఉంటాయని చెప్పారు. బీసీ నినాదంతో కాంగ్రెస్ అనవ సర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిందని, కాంగ్రెస్, బీ ఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మవద్దని కోరారు.

### కాళేశ్వరం అక్రమాలపై దర్యా ప్తు సీబీఐకి అప్పగించాలి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో జరిగిన అక్రమాలు, అవినీ తిపై సీబీఐ విచారణకు బీజేపీ డిమాండ్ చేస్తుందని రామచం దర్ రావు అన్నారు. ఎమ్మెల్యే ల కొనుగోలు విషయంలో మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ కథ స్క్రీన్ ప్లే నడిపించారని, ఈ డ్రామాలకు ఆయనే ఆధ్యుడని అన్నారు. కాంగ్రెస్ కూడా కేసీ ఆర్ ను అనుకరిస్తుందని ఎద్దే వా చేశారు.

### జీవో 49 పై బీజేపీ ని బద్నాం చేయవద్దు

ఆసీఫాబాద్ కొమరం భీమ్ జిల్లా లోని అటవీ ప్రాంతం లో నివశిస్తున్న గిరిజనులను, గిరి జన గ్రామాలను తొలగించ డా నికి తెచ్చిన జీవో 49పై బీజేపీ ని కాంగ్రెస్ పార్టీ బద్నాం చేస్తుం దని, ఈ జీవో విషయంతో త మకు ఎలాంటి సంబంధం లేద ని రామచందర్ రావు అన్నా రు. రానున్న కాలంలో రాష్ట్రం లో బీజేపీ డబుల్ ఇంజన్ స ర్కార్ రావడం ఖాయమని ఆ యన స్పష్టం చేశారు. ఈ కార్య క్రమం లో ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు జి. నగేష్ సి ర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబూ, పెద్ద పెల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నే త, కార్యక్రమం నిర్వాహకులు, ఒన్ నేషన్, వన్ ఎలక్షన్ జిల్లా అధ్యక్షులు అరిగేలా నాగేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ధోని, మాజీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ నాయకులు తాటిపల్లి రాజు, విజయ్ కుమార్, జిల్లా, మండ ల పార్టీ పదాదికారులు, మండ ల పార్టీ అధ్యక్షులు తదితరు లు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పకడ్బందీగా నిర్వహించాలి



**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి జి రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ సిబ్బందికి పలు సూచనలు సలహాలను చేశారు. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా వార్డుల వారీగా ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. టీఈ పోల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ రమేష్, ఎంపీ ఓ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ప్రాంగనంలో నిర్మించే కాంపౌండ్ వాల్‌కు పలు దిక్కుల గ్రిల్ గేట్స్ ఏర్పాటు చేయాలి




**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ లో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్‌కు నల దిక్కుల గ్రిల్ గేట్స్ ప్రయాణికుల పాదాచారులకు ఏర్పాటు చేయాలని ఖానాపూర్ వ్యాపారస్తులు స్థానిక తాసిల్దార్ సుజాతతో పాటు పట్టణ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్‌లకు వినతి పత్రాలు సమర్పించారు బస్టాండ్లో కాంపౌండ్ వాల్ నిర్మించి ఒకే దిక్కు మెన్ ఏర్పాటు చేయడం వల్ల నలు దిక్కులు పూర్తిగా మూసితే ప్రయాణికులు,బస్సులు దిగి ఎక్కడి వారు అక్కడికి వెళ్ళిపోకుండా ఒకే గేట్ నుండి వెళ్లడంతో రద్దీ ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ప్రయాణాలకు కలుగుతాయని వ్యాపారస్తులు వివరించారు ఒకేచోట్ల 40 ఫీట్ల ఇన్ గేటుకు బదులు 30 ఫీట్లు నిర్మించి మిగిలిన 10ఫీట్లలో ఐదు చోట్ల రెండుఫిట్లు చొప్పున ద్విచక్ర వాహనాలు పోకుండా పాదాచారులు ప్రయాణికులు వినియోగించుకునే విధంగా గ్రిల్ గేట్స్ ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని కోరారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ డిపో మేనేజర్‌తో పాటు ఆర్టీసీకి సంబంధించిన వివిధ ఇంజనీర్ అధికారులతో మాట్లాడుతూ ప్రయా ణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చిన్నచిన్న గ్రిల్ గేట్స్ తప్పకుండా నిర్మించాలని కోరారు కట్ట రాజన్న డాక్టర్ కేహెచ్ ఖాన్ రసూల్ ఖాన్ షికారి రమేష్ షికారి రవి మిర్జా బేగ్ పాల్గొన్నారు.

## గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధం

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించు కొని ఆయన చేసిన సేవలను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆ త్రం సుగుణక్క స్మరించుకు న్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణుల తో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పిం చారు. ఈ సందర్భంగా సుగుణ క్క మాట్లాడుతూ ప్రత్యేక రా ష్ట్ర ఉద్యమానికి ఆయువు ప ట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అ ని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా సుగుణక్క గుర్తు చేసుకున్నా రు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసిం చిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవి తాంతం తన పాటలతో ప్రజ లను చైతన్య పర్చారని అన్నా రు. పలు ఉద్యమ సంస్థల ఏ ర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరు లూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అ ని గుర్తు చేశారు. ఆయనచేసి న సాంస్కృతిక, సాహితీ సేవ లకు గుర్తింపుగా కాంగ్రెస్ ప్రభు త్వం గద్దర్ పేరిట తెలంగాణ ఫి ల్మ్ అవార్డులను సినీ కళాకా రులకు, సినీ ప్రముఖులకు అం దించడం జరిగిందన్నారు. గద్ద ర్ జయంతి, వర్ధంతిని ప్రభు త్వం అధికారికంగా నిర్వహిం చడంతో పాటు, వారి ఆలోచన లు, ఆశయాలను ముందుకు తీసు కె ళ్లేందుకు ప్రజా ప్రభు త్వం సిద్ధంగా ఉందన్నారు. గద్ద ర్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్, పరత్వాగ్ వి శాల్, గేడాం శ్రీధర్, కనక సుద ర్శన్, తిత్రేగోవింద్, వినోద్, శో భ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయం.. గుండెల్లో భయం

- బోథ్ కేంద్రం నుండి సోనాల వెళ్లే మార్గం గుంతలమయం
- ఒకవైపు గుంతలు మరోవైపు చెట్ల కొమ్మలు ముండ్ల పొదలు
- ఏమరపాటుతో నడిపితే ఎముకలు విరగడంకాయం



**బోథ్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రం నుండి సోనాల మండలానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారిందని మండల మానవ హక్కుల నాయకులు పేర్కొన్నారు. దీంతో ఈ విషయమై బుధవారం ఆర్ అండ్ బి అధికారి అజ్మత్ అలీకి నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల కమిటీ చైర్మన్ ఆదిత్య రెడ్డి, కన్వీనర్, గౌ డిసెల రమణ గౌడ్ లు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కన్వీనర్ రమణ గౌడ్ మాట్లాడుతూ బోథ్ మండలం లోని పొచ్చేర క్రాస్ రోడ్డు నుండి సోనాల మండల కేంద్రం మీదుగా మహారాష్ట్ర వైపుకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై కనుగుట్ట సమీపంలో గల పెద్ద వాగు దగ్గర, కౌట, సాకేర గ్రామల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ అంతరాష్ట్ర మార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు తమ రాకపోకలను కొనసాగి స్తుంటాయి. ఈ గుంతల కారణంగా ఇప్పటికే ఈ మార్గంలో పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. ఈ మార్గంలో గుంతలతో పాటు రోడ్డు కి ఇరువైపుల పెరిగిన చెట్లు, ముళ్ల పొదలు సైతం ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు పైకి వచ్చిన పొదల కారణంగా ముందర నుండి వచ్చే వాహనం కనిపించక పోవడంతో ప్రమాదాలకు గురవుతు న్నారు. ప్రమాదాలకు నెలవుగా మారిన గుంతలను పూడ్చివేయడంతో పాటు రోడ్డుకు అడ్డంగా వచ్చిన పొదలను తొలగించాలని ఆర్అండ్‌బి అధికారులను కోరారు. ముఖ్యంగా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేరకు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుంతలను పూడ్చాలని తెలిపారు.



### గుంతలను పూడ్చేల చర్యలు

బోథ్ మండల కేంద్రం నుండి సోనాల వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా తయారై గుంతలుగా మారి ప్రమాదకరంగా తయారైంది. ఈ విషయమై ప్రజా జ్యోతి అధికారిని వివరణ కోరగా అతి త్వరలోనే రహదారి టెండర్ల ప్రక్రియ మొదలు అయిందని. పూర్తికాగానే రహదారుల బాగు పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే ముఖ్యంగా పై అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటుగా తాత్కాలికంగా ఏర్పడిన గుంతలను పూడ్చేల చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు.

**ఆర్ అండ్ బి జే ఈ, మనీష్ వర్ధన్**

# పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు: ఎమ్మెల్యే అనిల్ జాధవ్

*నాటిన మొక్కలను అందరూ కాపాడుకోవాలి*

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఆనాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన హరిత హా రం కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో నెర డిగొండ మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో అటవీ శాఖ అధికారులు నిర్వహించి న వన మహోత్సవ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ విద్యార్థు లు, అధికారులతో కలిసి మొ క్కలు నాటారు. అనంతరం ఎ మ్మెల్యే మాట్లాడుతూ నాటిన మొక్కలను ప్రతీ ఒక్కరూ కా పాడుకోవాలని, పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అని అన్నారు. అనంతరం పాఠశాల లెక్చరర్లు ఎమ్మెల్యే కి సన్మానించి కళాశా లలో నెలకొన్న పలు సమస్యల ను వివరించారు. ఆయన వెంట మండల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్ర సాధన కోసం జీవితాన్నే అంకితం చేసిన జయశంకర్ సార్

*తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్ )*

**మంచిర్యాల, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్ ) నాయకులు అన్నారు. ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని బుధవారం బిఆరేస్ పార్టీ , టిబిజికెఎస్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతిని సంఘం యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత,తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా,ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కా అని అన్నారు . తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ కు అనునిత్యం అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు . పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అక్కురి సుబ్బయ్య ,యూనియన్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగు తున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందని, దీనికి తెలంగాణవాదులందరూ కంకణ బద్ధులై ఉంటారని ఆశిస్తూ న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగ తిరుపతి, హైమద్, మేడం తిరుపతి, ఆకునూరి సంపత్ ,దగ్గుల మధుకర్, కాటంరాజు, కుర్మిల్ల మోహన్, జనార్ధన్, రవి గౌడ్‌లు, యూనియన్ నాయకులు ఎండి లాల, వెంగల కుమార స్వామి, సాదుల భాస్కర్ ,పుప్పల సదానందం, రాజు నాయక్,గడ్డం సుధాకర్, వెంకట్ రెడ్డి,లక్ష్మణ్,జైపాల్ రెడ్డి, ప్రకాష్ మంత్రి, బిరుదు శ్రీనివాస్, గోపాల్, శ్యాం కుమార్, ప్రతాప్ లు పాల్గొన్నారు.



# ముగిసిన సిఆర్‌టి డెమో ప్రక్రియ



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ కాంప్లెక్స్ లోని పి. ఎం.ఆర్.సి. భవనంలో ని ర్వహించిన ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా సి.ఆర్.టి. అభ్యర్థుల డెమో ప్రక్రియ సజావుగా సా గిందని సమగ్ర గిరిజన అభివృ ద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలి పారు. బుధవారం నిర్వహించి న డెమో ప్రక్రియను ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 గిరిజన సంక్షేమ ప్రాథమిక పా ఠశాలలలో ఖాళీగా ఉన్న సి. ఆర్. టి. పోస్టులను భర్తీ చేసేం దుకు డెమో ప్రక్రియ నిర్వహిం చడం జరిగిందని, ఈ కార్యక్ర మానికి 96 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 90 మంది హాజరయ్యారని తెలి పారు. తుది జాబితాను ప్రక టించి ఖాళీగా ఉన్న పోస్టులలో నియామక ప్రక్రియ చేపడతా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డి.డి.టి.డబ్ల్యూ. అం బాజీ, ఆసిఫాబాద్ డి. డి. టి. డబ్ల్యూ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ బి.ఈడి. ప్రవేశ దరఖాస్తు స్వీ కరణ గడువు పొడిగింపు

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న బి.టి.డి.ఎ. కళాశా లలో బి.ఈడి. 2025- 27 వి ద్యా సంవత్సరానికి గాను ప్రవే శాల దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగిం చడం జరిగిందని సమగ్ర గిరిజ న అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు తేదీ ఈనెల 8వ తేదీ వరకు ఉండగా 14వ తేదీ వర కు పొడిగించడం జరిగిందని, ప్రవేశ కౌన్సిలింగ్ తేదీ 14 నుం డి 21వ తేదీకి మార్చడం జరి గిందని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి అవ కాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.

## చిరుతపులి దాడిలో లేగదూడ మృతి యజమానికి నష్టపరిహారం

**లక్షెట్టిపేట, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** మండలం లోని తలమాల అటవీ శివారు ప్రాంతంలో సోమవారం చిరుతపులి దాడిలో లేగదూడ మృతిచెందగా యజమాని పూసం లచ్చుకు బుధవారం అటవీ క్షేత్రాధికారి లక్షెట్టిపేట్ కార్యాలయం లో రూ.12వేల పరిహారం అందించారు. ఫారెస్ట్ రేంజర్ కే.అనిత మాట్లాడుతూ వన్యప్రాణుల దాడుల్లో మృతి చెందిన పశువులకు అటవీశాఖ ఆధ్వర్యంలో వెంటనే స్పందించి పరిహారం అందిస్తున్నామని, వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. లేగదూడ యజమాని మాట్లాడుతూ తక్షణమే (24 గంటల్లో) స్పందించి పరిహారం అందించిన ఫారెస్ట్ డివిజనల్ అధికారి కే.సర్వేశ్వర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ అల్తాఫ్ హుస్సేన్, ఎఫ్ బీ ఓ లు చంద్రశేఖర్, రాజశేఖర్, వెల్తాపు సుధాకర్ (మాజీ సింగల్ విండో చైర్మన్) పాల్గొన్నారు.



## వాంకిడి బౌద్ధ విహార్ గోపుర నిర్మాణం కొరకు పలు నమూనల పరిశీలన



**వాంకిడి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో నిర్మాణం అవుతున్న బౌద్ధ విహార్ గోపుర నిర్మాణం కొరకు మహారాష్ట్రలోని బౌద్ధ విహార్ గోపుర నిర్మాణాలను బుధవారం భారతీయ బౌద్ధమసభ నాయకులు పరిశీలించారు. మహారాష్ట్రలోని రాజుర తైసిల్ లోని వీరూర్ పంచాయతీలో గల కవిట్ నగర్, సింధీ గ్రామాలలో ఇటీవల బౌద్ధమత ఆచారం ప్రకారం నిర్మించిన బౌద్ధ విహారాలను పరిశీలించి దానిపై ఉన్న గోపుర నిర్మాణం గురించి గ్రామస్తులను అక్కడ ఉన్న బౌద్ధ ఉపాసకులను అడిగి తెలుసుకున్నారు. వాంకి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బౌద్ధ విహార్ కు సరిపడు గోపురం నిర్మాణం ఎత్తు వెడల్పు పొడవు ను అక్కడి వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహా సభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాసకులు రమేష్ డోంగ్రే, కాంట్రాక్టర్ నానాజీ పాల్గొన్నారు.

## ఢిల్లీలో చెన్నూరు నేతల ఆందోళన




**చెన్నూరు, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లకి ఆమోదం తెలపాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ నేతలు చేపట్టిన ఆందోళనలో కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోడీ 42శాతం రిజర్వేషన్ల ఆమోదంపై కాలం వెళ్ళదీస్తూ బీసీలను మోసం చేస్తున్నాడని, ఇప్పటికైనా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోధించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సార్ సేవలు ఆదర్శప్రాయం

**మందమర్రి , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ముందుగా స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రొఫెసర్ గా పని చేస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవాలని కోరుకున్న వ్యక్తులలో మొదటి వరసలో ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో దిశా నిర్దేశం చేసినటువంటి గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. సార్ ఆశించినట్లు మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళే మార్గంలో మనందరం మరింత కష్టపడి పని చేస్తూ సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి నాయకుడు సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సి.ఎం.ఓ.ఏ.ఐ ఏరియా అధ్యక్షులు రమేష్, సీనియర్ పి.ఓ శంకర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రము లోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం తలమడుగు, భీంపూర్, తాంసి మండలాలకు దూరబారం అవుతున్న సందర్భంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆదిలాబాద్ పట్టణంలోని కైలాష్ నగర్‌లో ఉన్న డిఆర్ డిఎగెస్ట్ హౌస్ ను బోథ్ ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంగా కేటాయిం చాలని కోరి బుధవారం ఆదిలాబాద్‌లో బోథ్ ఎమ్మెల్యే క్యాం పు కా ర్యాలయంను మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తాంసి, భీంపూ ర్, తలమడుగు ప్రజల సమ స్యలు తెలుసు కోవడానికి వా రికి దగ్గరగా ఆదిలాబాద్ పట్ట ణంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి



**బజార్ హత్నూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండల కార్యాలయంలో మండల తాసిల్దార్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్.ఆర్ ఐనూర్ సింగ్ కరుణాకర్. మహేందర్. సాగర్ రెడ్డి. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన గజానంద్ నాయక్



**నార్నూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ లి సోదరుడు స్వర్గీయ రాథోడ్ నర్సింగ్ మృతి చెందడంతో వారికీ కుటుంబాన్ని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పర్పణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారితో పాటు లిమాజీ ఏఎంసి చైర్మన్ శ్రీరాం జాదవ్, పంచాయతీ రాజ్ ధర్మేందర్ ఆడేలినారాయణ మాజీ సర్పంచ్ రాథోడ్ రామారావ్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి



**జైపూర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** జైపూర్ మండలంలోని తహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ వనజ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యొక్క జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు,విద్యార్థి దశ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణలోని సమాజాన్ని ఒకే వేదిక మీదికి తీసుకురావడంలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

## పారిశుద్ధ్యం పడకేసింది

### చెత్త పేరుకుపోయి, రోడ్లపైకి మురికి నీళ్లు పట్టించుకోని అధికారులు



**వాంకిడి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్యం పట్ల గ్రామాల కార్యదర్శ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజల నుంచి విమర్శలు తేజపూర్ గ్రామం లో%జూ% పారిశుద్యం పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యగా ఉంటున్నారు అన్ని గ్రామస్తుడు రాహుకుమార్ ఆవేదన వ్యక్తపార్చారు తేజపూర్ గ్రామం లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. పారిశుద్ధ్యం పడకేసిందని, మురికి కాలువలో చెత్త పేరుకుపోయి, రోడ్లపైకి మురికి నీరు రావడంతో గ్రామస్తులు అనారోగ్యానికి గురై హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గ్రామంలో ఇళ్ల మధ్యలో పెంట కుప్పలు ఉండడంతో గ్రామాల ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు.ఫోన్ చేస్తే కొందరు ఎత్తి మరికొందరు ఎత్తకుండా ఏదో ఒక సాకు చెప్పి పక్కకు తప్పుకుంటున్నార గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝరి పూనాగూడ బాలురా ఆశ్రమ పాఠశాలలో బుధవారం ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సరస్వతి, ఉపధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, సాంబన్న కిషన్ రాథోడ్, పోతన్న, భోజ రెడ్డి, రాములు, ఆడే ధర్మ సింగ్, గంగయ్య, కమలాకర్, పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో వారోత్స వాలు



**ఖానాపూర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ పట్ట ణంలో విద్యానగర్ టు లో తల్లి పాల వారోత్సవాలు, అన్న ప్రాసన కార్యక్రమాలు సందర్భంగా పుట్టిన వెంటనే పాపకు తల్లిపాలు సేస్కర మని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆశ వర్కర్ స్వాతి హయ లక్ష్మి ఆరోగ్య సిబ్బంది నారాయణ పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇప్పటివరకు పరిష్కరించిన భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని వారంలోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే, తిరస్కరణకు సంబంధించి కారణాలను తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. అన్ని రకాల పౌర సేవలను గుర్తింపు పత్రాలను వెంటవెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా పత్రాల జారీ ప్రక్రియలో ఆలస్యం చేయకూడదని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న కుల, ఆదాయ, నివాస, తదితర ధ్రువీకరణ పత్రాల వివరాలను తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని చెప్పారు. కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని సకాలంలో పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని అన్నారు. సదరు రైస్ మిల్లర్ల ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు వినగాడ వద్దని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే మరియు ల్యాండ్ రికార్డ్ ఆర్ సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి కి ప్రభుత్వం కృషి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**సొనాల లో కోళ్ల పెంపకం ఫారం ప్రారంభం**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** మహిళలకు స్వయం ఉపాధి తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సో నాల మండలం కోట (కే) గ్రా మంలో కోళ్ల ఫారం జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మం లో భాగంగా, కోట(కే) గ్రా మంలో నిర్మించిన కోళ్ల ఫారా న్ని జిల్లా కలెక్టర్ బుదవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మం మహిళల ఆర్థిక స్వావ లంబనను పెంపొందిం చేందుకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరిచేందుకు రూపొందించ బడిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, మహిళలు స్వయం ఉ పాధిని పొందేందుకు ఎన్నో అ వకాశాలు ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సహకారం తో నూతన ఉపాధి అవకాశా లు విస్తరిస్తున్నాయిని అన్నా రు.ఈ కోళ్ల ఫారం ద్వారా మ హిళా స్వయం సహాయ సం ఘాలకు ఉపాధి అవకాశాలు లభించడమే కాక, గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార భద్రత కు కూడా తోడ్పాట వుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఓ రవిందర్, తదితరు లు పాల్గొన్నారు.



# ఎస్బిఐ సేవలు అభినందనీయం





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**బంగారు గూడ ప్రాథమిక పాఠశాల సందర్శన**

**వాటర్‌ప్యూరిఫైయర్, బ్యాగ్ లు, షూస్ ల పంపిణి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** సామాజిక సేవలలో భాగంగా ఎస్బిఐ చేస్తున్న సేవలు అభి నందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో నిర్మాణ్ ఫౌం డేషన్ వారి సహకారంతో, బు ధవారం మండల పరిషత్ ప్రా థమిక పాఠశాల బంగారు గూ డలో బ్యాగులు, స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సదు పాయాలు కల్పించాలనే ఉద్దే శంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా వారు నిర్మాణ్ సంస్థ వారి సహకారంతో పాఠశాలలోని వి ద్యార్థులకు త్రాగు నీరు, శుద్ధి చేసే వాటర్ ప్యూరి ఫైయర్, అ యిదు అల్మారాలు, 155 స్కూ ల్ బ్యాగులు ,155 జతల స్కూ ల్ షూస్ పాఠశాలకు, 2 ఎచ్ పి కంప్యూటర్ లు, ఒక మైక్ సెట్ ను, పాఠశాల బ్యాగులో పది నోట్ బుక్కులు ఒక పెన్ను ల ప్యాకెట్టు, ఒక పెన్సిల్ బా క్స్, ఒక పరీక్ష అట్ట, ఒక లాంగ్ స్కేలు, జామెంట్రీ బాక్స్, వాట ర్ బాటిల్ ఉన్నాయి. వీటన్నిటి ని ఎస్ బిఐ వారు విరాళంగా ఇచ్చారు. దీనిలో భాగంగా కలె క్టర్ రాజర్షి షా 5 వ తరగతి గణిత పాఠ్యాంశం ఉపాధ్యా యుడు బోధిస్తున్నపుడు గమ నించి, వర్క్ బుక్ లను పరిశీ లించి సంతృప్తి చెంది కొన్ని స లహాలు ఇచ్చారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రామచంద్రరావు ఆదిలా బాద్ రీజినల్ మేనేజర్, లిడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కు మార్, బాలకృష్ణ మేనేజర్(మా నవ వనరులు), విద్యాశాఖ అ ధికారి కార్యాలయ సెక్టర్ అధి కారులు, ప్రధానోపాధ్యాయు రాలు గంగాదేవి, ఉపా ధ్యా యులు రాజేశ్వర్, ప్రశాంత్, సుదర్శన్, విద్యార్థిని, విద్యా ర్థులు, విద్యార్థుల తల్లితండ్రు లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర

**సింగరేణి ఎస్టిపిపి జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు**



**మంచిర్యాల , ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలకపాత్రను పోషించారని, రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన గణనీయమైన కృషి మరువలేనిదని సింగరేణి ఎస్ టిపిపి జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు అన్నారు. బుధవారం సింగరేణి యాజమాన్యం ఆదేశానుసారము ఎస్టిపిలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంతో పాటు అందరూ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, జయశంకర్ తన ఆస్తిని,జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన ఇతర అధికారులు, ఉద్యోగులు జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎం ( పిపిఎస్) అండ్ (చీఫ్ ఓ అండ్ ఎం) ఏం నరసింహారావు ,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ , సీఎంవో ఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదనమోహన్, ఏజీఎం( సోలార్)ఎస్ శ్రీనివాస్, బిజిఎం( సివిల్ ) అజాజుల్లా ఖాన్, డీజీఎం( పర్సనల్ ) కిరణ్ బాబు, డీజీఎం పంతుల, సీనియర్ పిఓ ఠాకూర్ మోహన్ సింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనకు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్

- **అదనపు ఎస్పీ బి సురేందర్ రావు**
- **తెలంగాణ స్ఫూర్తిదాతకు ఘన నివాళి**
- **ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** జయ శంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి చేసిన కృషి, సేవలు మరువ లేనివని, తెలంగాణ ఉద్యమానికి మలి దశలో ఊపిరి పోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స దా చిర స్మరణీయులు అని అ దనపు ఎస్పీ బి సురేందర్ రా వు అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ఆదేశాల మేరకు జిల్లా పోలీ సు ముఖ్య కార్యాలయంలో ఆ చార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరిం చుకున్నారు. సిబ్బందికి జ యంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పోలీ సు అధికారులు అందరూ ఆ చార్య జయశంకర్ సార్ చిత్ర పటానికి పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ మాట్లాడుతూ జి ల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్, కార్యాలయాలలో జయశంకర్ జన్మదిన ఉత్సవాలను ఘనం గా జరుపుకున్నట్లు తెలిపారు. ఆచార్య జయశంకర్ సార్ తె లంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఆచార్య జయశంకర్ సార్ దూరదృష్టి తెలంగాణ రా ష్ట్ర అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అవుతుం దని గుర్తించి రాష్ట్ర సాధనకు తొలి దశలో, మలి దశలోముం దుండి నడి పించారని తెలిపా రు. ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు జరిగే అన్యాయాన్ని గు ర్తించి రాష్ట్రం ఏర్పడితే ఉద్యో గాలు, ఉపాధి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి త్వరగా సాధ్యమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ రాష్ట్ర సాధ నకు తన చివరి రోజు వరకు పోరాడారని స్మరించుకున్నారు. ఈ కా ర్యక్రమంలో డిఎస్పీలు పోతా రం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పోలీసు ముఖ్య కార్యా లయం ఏవో భక్త ప్రహ్లాద్, సూ పరిన్ టెండెంట్లు సులోచన, సంజీవ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ గుణ వంతరావ్, డిసిఆర్బి, పోలీసు కార్యాలయ సిబ్బంది, ఎన్ఐబి ఫింగర్ప్రింట్ తదితరులు పా ల్గొన్నారు.